ఇసుక తవ్విన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబులు, తదితరులు

ఉగ్ర దాడి తదుపరి పరిణామాలపై నిజాలు నిగ్గు తేల్చాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రాంభూపాల్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్

ప్రజాశక్తి - గుంతకల్లు

కాశ్మీర్‌లోని పెహల్గాం పర్యాటక ప్రాంతంలో జరిపిన ఉగ్రవాదుల దాడులలో 26 మంది పర్యాటకులు మృతి చెందడం బాధాకరమని అయితే ఆ ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలని సిపిఎ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ డిమాండ్ చేశారు. పెహల్గాం ఉగ్రదాడుల అనంతరం జరిగిన పరిణామాలపై సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సదస్సు నిర్వహించారు. ఆపార్టీ పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన వి. రాంభూపాల్ మాట్లాడుతూ పెహల్గాం ఉగ్రవాదుల దాడికి దేశవ్యాప్తంగా సమైక్యతా భావం వెల్లివిరిసిందన్నారు. అయితే అమెరికా దేశ అధ్యక్షులు ట్రాపర్ చొరవతో కాల్పుల విరమణ తదనంతరం జరిగిన సంఘటనలు ఇన్నేళ్ల దేశ సార్వభౌమత్యాన్ని ప్రశ్నార్ధకంగా మార్చాయన్నారు. మత విద్వేషాన్ని రెచ్చగొట్టేందుకు ఉగ్రదాడుల జరిగాయని అయితే యుద్ధోన్మాదంతో రెచ్చిపోయిన మూకలు అధికారుల మీద వారి కుటుంబ సభ్యుల మీద చేస్తున్న ట్రోలింగ్ దాడులు సమైక్యతకు సవాళ్ల విసురుతున్నా యన్నారు. ఆ ఘటనపై ఇంత జరుగుతున్నా దేశ ప్రధాని మోడీ మౌనమునిగా మారిపోవడం మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపికి మద్దతు ఇస్తున్న టిడిపి,జనసేన పార్టీల ముఖ్య నేతలు ఖండించకపోగా బిజెపి తిరంగా యాత్రను ప్రభుత్వ యాత్రగా మార్చి లౌకిక శక్తులను దూరం చేసుకుంటున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలు చేస్తున్న ఈ దుర్మార్గపు చర్యలను వైసిపి కూడా వ్యతిరేకించడం లేదన్నారు. బిజెపికి ఉపయోగపడే చర్యలు అంతిమంగా ఈ మూడు పార్టీలకు చేటు చేస్తాయని గుర్తించాలన్నారు. యుద్ధోన్మాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక రాష్ట్ర వారసత్వపు విలువలను కాపాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపైనే కాకుండా దేశ ప్రజలపై కూడా ఉందన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే విధంగా ఉందన్నారు. ఈ ఘటనతో త్రివిధ దళాల ఉన్నతాధికారులపై ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు షోషల్ మీడియాలో వ్యతిరేకంగా ట్రోలింగ్‌లు చేయడం దుర్మార్గమన్నారు. సైనికులను, అధికారులను, మహిళలను కించపరిచే విధంగా మతోన్మాద శక్తులు షోషల్ మీడియాలో ట్రోలింగ్లు చేస్తుంటే కేంద్రంలోని పెద్దలు స్పందించకపోవడం అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. పెహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్తాన్ పై మన దేశం యుద్ధం చేసేందుకు సిద్ధం అయిందన్న రీతిలో మోడీ సర్కారు జిమ్మిక్కులు చేసిందన్నారు.పాకిస్తాన్ మన దేశంపై దండెత్తి వస్తే ఎలా రక్షణ పొందాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా సైనికులతో మాక్ డ్రిల్ చేయించి దేశ ప్రజలను మభ్య పెట్టిందన్నారు. ఉగ్రవాదులను మట్టుపెట్టక ముందే ఇరు దేశాల మధ్య చర్చలు లేకుండా కాల్పుల విరమణ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇరు దేశాల మధ్య చర్చలు జరిపి యుద్ధం తనే నిలువరించా నని అమెరికా అధ్యక్షులు ట్రంప్ ట్విట్టర్ వేదికగా ప్రకటించడం దేశ సార్వ భౌమత్వానికి విఘాతం కలిగించేలా ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆ ఘటనపై తన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకు ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ దాని అనుబంధ సంఘాలతో సైన్యంపై,అధికారులపై,మహిళలపై సోషల్ మీడియాలో వ్యతిరేకంగా ట్రోలింగ్‌లు చేస్తోందని ఆరోపించారు. ఏది ఏమైనా ఆ ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. ఈ సదస్సులో సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ జిల్లా నాయకులు సూరేష్, సిపిఐ నాయకులు సురేష్, రిటైర్డు ప్రిన్సిపల్ రామకృష్ణ నాయుడు, ప్రజా సంఘం నాయకులు తారకేష్, వై. శ్రీనివాసులు, ఆదినారాయణ, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ నాయకులు సాకె నాగరాజు, జగ్గిలి రమేష్, కసాపురం రమేష్, పట్టణ నాయకులు డి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఉలిగప్ప, ఓబులేసు, షాష, అబ్దుల్లా, భాష, రామునాయక్, జ్యోతి, జయమ్మ, సూరి, షాకీరా తదితరులు పాల్గొన్నారు

జీవో ముసుగులో ఇసుక అక్రమ రవాణా

సిపిఎం రాష్ట్ర నాయకులు జి. ఓబులు

ప్రజాశక్తి - శింగనమల

జీవో డి కాస్టింగ్ పేరుతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని సిపిఎం రాష్ట్ర నాయకులు జి ఓబులు, జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప విమర్శించారు. ఈ మేరకు వారు శుక్రవారం మండలంలోని తరిమెల గ్రామ పరిధిలో జరుగుతున్న ఇసుక మాఫియా దందాను గ్రామ రైతులతో కలసి పరిశీలించారు ఈ సందర్భంగా జి ఓబులు మాట్లాడుతూ కనేకల్, బొమ్మనహల్ మండలాల్లో గాలి మేటలు, ఇసుకమేటలు పెట్టినప్పుడు ఈ ఇసుకను తరలిస్తే లోపల సారవంతమైన భూమిని మట్టి ఉంటుందని ఆ మట్టిలో వ్యవసాయం చేసుకోవచ్చని ఈ ఇసుక దిబ్బలు ఉన్నప్పుడు తోలుకోవచ్చని59 జీవో నెంబర్ డి కాస్టింగ్‌తో ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందన్నారు. అలాంటి జీవో డిక్రాస్టింగ్ పేరుతో తరిమెల గ్రామంలో అక్రమ రవాణా జరుగుతోందని విమర్శించారు. ఇసుక మాఫియా తన దందా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటోందన్నారు. గతంలో కూడా ఇసుక మాఫియా దందా కొనసాగించిందన్నారు. గతంలో శరత్ చంద్రారెడ్డి అనే వ్యక్తి ఇసుక మాఫియా చేశారని ప్రస్తుతం తనయుడు వంశీ గోకుల్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి పేరు మీద డికాస్టింగ్ తెచ్చుకున్నారన్నారు. అయితే వారు పెన్నా నది పరివాహక ప్రాంతం నుంచి ఇసుక తరలిస్తున్నారని విమర్శించారు. పగలంతా డంపింగ్ చేసుకొని రాత్రి వేళల్లో టిప్పర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. జీవో ప్రకారం సచివాలయంలో జియో టాగింగ్ చేసి ఎవరికి ఉచిత ఇసుక కావాలి ఆ ఇసుక ఎవరికి తరలిస్తున్నారన్న సమాచారం ఉండాలని, 24 గంటల్లోపు అన్లోడ్ కావాలని అన్నారు అయితే ఇప్పుడు జరుగుతున్న ఇసుక దందాలో గవర్నమెంట్ ఇచ్చిన జీవోను తుంగలో తొక్కారన్నారు. కొంతమంది రౌడీలు అక్కడక్కడ కొంతమంది ఉంటూ ఎవరైనా ఇసుక దందా గురించి ఆరా తీస్తే వారిని చంపుతామని బెదిరిస్తున్నారని విమర్శించారు. రైతులను, గొర్రెల కాపరులను అక్కడికి రానీయకుండా ఇసుక దందా చేస్తున్నారన్నారు. ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టకపోతే పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఉన్న కొంతమంది భూములు కోతకు గురై నష్టం వాటిల్లుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఇచ్చిన పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజుతో పాటు తరిమెల రైతులు బాలి రెడ్డి కోటీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధు రెడ్డి, మహేష్, దండు విజయ్, సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్, ఆవుల రామాంజనేయులు, గంప మల్లయ్య, రామాంజనేయులు, తరిమెల గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

కార్మికుల కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జెండా ఆవిష్కరణలో నాయకులు

దేశంలో అన్ని వర్గాల కార్మికుల సమస్యల పై పోరాటం చేసి వారి కష్టాలు తీర్చడం సిఐటియు జెండాతోనే సాధ్యమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక గణేనాయక్ భవన్ వద్ద నిర్వహించిన వేడుకల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో ఆవిర్భవించిన సిఐటియు నేటి వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తూ, కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటోందన్నారు. భారతదేశ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికుల కనీస వేతనం కోసం, కార్మిక హక్కుల కోసం, వారి రక్షణ కోసం, నిత్యం కార్మికులతో మమేకమవుతూ, ఐక్యం చేస్తూ, పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్మికులలో కుల, మత ప్రాంత భేదాలు లేకుండా దేశ సమైక్యతను నింపుతూ, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా, కార్మిక వర్గ కష్టాల విముక్తి ధ్యేయంగా సిఐటియు పోరాటాలు చేస్తోందన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు ఉరితాడుగా మారాయని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం నాలుగు కార్మిక కోడ్స్ రద్దు, 29 కార్మిక చట్టాల అమలుకై జులై 9వ తేదీ నిర్వహిస్తున్న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.నాయుడు, జిల్లా కార్యదర్శి రమాదేవి, నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజ, మున్సిపల్, సివిల్ సప్లై, జనరల్ హమాలీలు, అంగన్‌వాడీ, భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్, మెడికల్ రెప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, ఆజాం భాష, ఆదినారాయణ, సురేంద్ర, శ్రీనివాసరావు కార్మికులు పాల్గొన్నారు.**సిఐటియు నగర కమిటి ఆధ్వర్యంలో..** సిఐటియు నగర కమిటి ఆధ్వర్యంలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ఆయా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఎగుర వేసి కార్మికులు, శ్రామికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సచివాలయ కార్యదర్శిపై టిడిపి నేత దుర్భాషలు

మహానాడుకు జనం తరలించలేదని ఆగ్రహం-కార్పొరేషన్‌లో సచివాలయ కార్యదర్శుల ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలుకై దాడులు నిర్వహించిన టీములో కార్యదర్శి దిలీప్‌పై గురువారం జరిగిన దాడులు ఘటన మరువకనే శుక్రవారం సచివాలయ కార్యదర్శి అశ్వర్థరెడ్డిపై తెలుగుదేశం నాయకుడు రాజేష్‌నాయుడు దుర్భాషలాడిన శుక్రవారం ఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహానాడుకు బస్సుల్లో జనం తరలించడానికి చర్యలు చేపట్టలేదని 29వ వార్డు కార్యదర్శి బూతులు మాట్లాడుతూ శనివారం జరిగే సాంఘిక భద్రత పెన్షన్లను అడ్డుకుంటామని దిక్కున వారికి చెప్పుకోమంటూ చిందులాడుతూ చేసిన ఆడియో వైరల్‌గా మారింది. దీంతో నగరంలోని 73 సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులు శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు, కార్యదర్శి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయ విధులు నిర్వహించే సిబ్బందికి రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్నారు. మహానాడుకు జనాలను తరలించాలని అటు ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గానీ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. ఈనేపథ్యంలో మహానాడు కోసం ఏర్పాటు చేసిన బస్సులకు జనాలు తరలించేలా ఫోన్లు చేయలేదని సచివాలయ ఉద్యోగిపై అసభ్య పదాలత పదజాలంతో దూషించటం బాధారకమన్నారు. దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షాకీర్ హుస్సేన్‌ను కలిసి సచివాలయ కార్యదర్శులు వినతిపత్రం సమర్పించారు.

రాజేష్‌నాయుడుపై చర్యలు తీసుకోవాలి

అనంతపురం కలెక్టరేట్ : మహానాడు కార్యక్రమానికి జనాన్ని తరలించలేదంటూ సచివాలయ ఉద్యోగిపై అనుచితంగా ప్రవర్తించిన టిడిపి నాయకుడు రాజేష్‌నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలి. పార్టీ కార్యక్రమానికి, ఉద్యోగికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఉద్యోగులను ప్రజలకు అవసరమైన పనులు కోసం ప్రశ్నించడం తప్పులేదన్నారు. కానీ రాజకీయ పార్టీ వేడుకలకు ప్రజలను తరలించలేదంటూ బెదిరించడం సిగ్గుచేటున్నారు. సచివాలయ ఉద్యోగి అశ్వత్‌రెడ్డిని బెదిరించిన రాజేష్‌నాయుడుని చట్టపరంగా శిక్షించాలి

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

సచివాలయ ఉద్యోగిపై దుర్భాషలు బాధాకరం

అనంతపురం కలెక్టరేట్ : సచివాలయ ఉద్యోగి అశ్వత్‌రెడ్డిని అనుచితంగా దూషించిన టిడిపి నాయకుడు రాజేష్ నాయుడుపై చర్యలు తీసుకోవాలి. సచివాలయ ఉద్యోగులను జనాన్ని తరలించాలని ఆదేశించడం, రాలేదని రౌడీలా తిట్టి బెదిరించడం సరికాదు. ఉద్యోగిని తిట్టి బెదిరించినందుకు రాజేష్‌నాయుడుపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో అశ్వత్‌రెడ్డి పక్షాన పోరాటాలు చేయాల్సి వస్తుంది.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

1 నుంచి తిరుపతి కదిరిదేవరపల్లి రైలు పునఃప్రారంభం

ప్రజాశక్తి-రాయదుర్గం

ఏడాదిన్నర పాటు రద్దయిన తిరుపతి-కదిరిదేవరపల్లి రైలు ఎట్టకేలకూ జూన్ 1వ తేదీ నుంచి పునఃప్రారంభం కానుంది. 2023 నవంబర్ నెలతో పాక్షికంగా రద్దయిన రైలు మరమ్మతులు, అభివృద్ధి పనుల పేరిట నెలనెలా పాక్షికంగా రద్దు చేస్తూ వచ్చారు. ఈనేపథ్యంలో 1వ తేదీ నుంచి 57405 నెంబర్ రైలు తిరుపతి నుంచి బయలుదేరుతుంది. ఇదే 2న కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లనుంచి. ఈమార్గంలోని ప్రయాణికులు రైలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బిఎల్ శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నుంచి బయలుదేరిన రైలు ఉదయం 11-03 గంటలకు రాయదుర్గం స్టేషన్ చేరుతుంది. కదిరిదేవరపల్లి నుంచి బయలుదేరిన రైలు మధ్యాహ్నం 3-49 గంటలకు రాయదుర్గం రైల్వేస్టేషన్ చేరుతుంది.

డాటెడ్ , 22ఎ భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఎ భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి, డిఎల్ఎన్సి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ భూముల సమస్యలు "ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తున్నాయని ఆ అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 16 క్లెయిమ్స్‌ని విచారించారు. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 31 దరఖాస్తులను పరిశీలించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి వివరాలను విచారించి నిబంధనల ప్రకారం అన్ని వివరాలు సక్రమంగా ఉన్న వాటిని ఆమోదించాలని వివరాలు సరిగా లేనివాటికి పున్న పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, డిఆంవొ ఏ.మాలోల, ఆర్డీవోలు కేశవనాయుడు, వసంతబాబు, ఆర్‌బిఎస్‌కె శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

డిఎంహెచ్ఓ డాక్టర్ ఇబి. దేవి

ప్రజాశక్తి - అనంతపురం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఈబీ. దేవి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు లోని అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఒలో పాటు హౌసింగ్ పీడీ శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, డా లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ , డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్, హౌసింగ్ శాఖల అధికారులు, పతాంజలి సంస్థ రవి కుమార్, వారి సిబ్బంది, వివేకానంద సంస్థ రాజశేఖర్ రెడ్డి , బ్రహ్మకుమారీ శారద,హౌసింగ్ బోర్డు ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ నగర కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సిఐటియు అనుబంధ భగత్‌సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర నూతన కమిటి ఎన్నుకున్నట్లు నగర కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం సిఐటియు కార్యాలయంలో భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ 9వ నగర మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. యూనియన్ నగర కార్యదర్శిగా ఎన్టీఆర్ శ్రీనివాసులు, అధ్యక్షులుగా ఆజాంబాషా, కోశాధికారిగా ఆదినారాయణతో పాటు 12 మంది ఆఫీస్ బేరర్స్, 10 మంది నగర కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

భగత్‌సింగ్ ఆటోయూనియన్ నాయకలు

రాయలసీమ వాసివని ఇప్పుడు గుర్తొచ్చిందా బాబూ..?

చంద్రబాబు పాలనలో హంద్రీనీవాకు చేసిందేమిటి?

కూటమి మోసాన్ని వివరించేందుకు 4న 'వెన్నుపోటు దినం'

వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

రాయలసీమ వాసినని చంద్రబాబుకు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా? అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన ఇన్నేళ్లలో రాయలసీమకు ఆయన చేసిందేంటని అన్నారు. సీమకు జీవనాడి అయిన హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించిన చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కడపలో మూడు రోజుల పాటు నిర్వహించిన మహానాడు మొత్తం ఆత్మస్తుతి.. పరనిందకు పరిమితం అయిందని విమర్శించారు. ఎవరికి వారు పొగుడుకోవడం, వ్యక్తిగతంగా వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు వేదికను వాడుకున్నారని తెలిపారు. చంద్రబాబును లోకేష్.. లోకేష్‌ను చంద్రబాబు పొగుడుకుంటూ నేతలంతా మూడ్రోజులు జగన్నామస్మరణ చేశారని ఎద్దేవా చేశారు. మహానాడు సందర్భంగా ఎన్టీఆర్‌ను పెట్టి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో విడుదల చేసిన వీడియోపై అనంత వెంకటరామిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్టీఆర్ చివరి దశలో చంద్రబాబును ఉద్దేశించి ఏం మాట్లాడారో ఆ వీడియోలు ప్రదర్శించి ఉంటే బాగుండేదని అన్నారు. లోకేష్ తనకు తాను యువరాజులా భావిస్తూ ఆరు శాసనాలు అనడం.. దాన్ని గేమ్‌ఛేంజర్ అంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనాలు ఉండవని గుర్తు చేశారు. రెండు సార్లు వరుసగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 40 టీఎంసీల హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించిన చరిత్ర కలిగి ఉన్నాడనిఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోతిరెడ్డిపాడు పనులు చేస్తుంటే కోస్తా జిల్లా నేతలతో కలిసి పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ధర్నాలు చేయించిన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా వైఎస్ జగన్ హయాంలో కర్నూలుకు హైకోర్టును తీసుకొస్తే దాన్ని అమరావతిలో పెట్టి కేవలం బెంచ్ పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర విభజనకు ముందు రాయలసీమకు ఎయిమ్స్ మంజూరైతే దాన్ని మంగళగిరి తరలించారని ఆరోపించారు. చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా వెన్నుపోటు ఖాయమని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన విషయాన్ని గుర్తు చేశారు. 2014లో మహిళలు, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేశారన్నారు. ఇప్పుడు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేయకుండా వెన్నుపోటు పొడుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రెడ్‌బుక్‌ను చూసి భయపడేవాళ్లు ఎవరూ లేరని హెచ్చరించారు. వ్యవస్థలను చేతిలో పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇప్పటికే న్యాయస్థానాలు కూడా తప్పు పడుతున్నాయని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా లోకల్ బాడీ ఎన్నికలు జరిపితే ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరిస్తూ.. జూన్ 4వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హక్కుల సాధనకు ఐక్య పోరాటం

సిఐటియు ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్మికుల హక్కుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అలుపెరగని పోరాటాలు చేద్దామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పిలుపునిచ్చారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మాస్టర్ ఆఫీస్ వద్ద కార్మికులతో కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకున్న 1970 మే 30వతేదీన సిఐటియు ఆవిర్భవించిందన్నారు. బానిస బతుకుల నుంచి విముక్తి కోసం నిలిచిన జెండా ఎర్రజెండాగా అమరవీరుల త్యాగాలని స్మరించుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్న కార్మికవర్గాన్ని ఐక్యత పోరాటంగా నడపాలన్నారు. మనిషికి చావు ఉంటుందిగానీ, ఎర్రజెండాకు చావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శులు ముత్తుజ, వెంకటనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, తిరుమలేష్, కోశాధికారి లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కోనప్ప జయరామ్ రాఘవ, ఇమాంబీ, సహాయ కార్యదర్శులు బండారి స్వామి, శశీంద్రకుమార్, వరలక్ష్మి పెన్నోబులేసు, కమిటీ సభ్యులు కమల్ మరియమ్మ, ప్రభాకర్, కార్మికులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : దేశంలో అన్నివర్గాల కార్మికుల సమస్యలపై పోరాటం చేసి వారి కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాకేంద్రంలోని గణేనాయక్ భవన్‌లో ఉన్న సిఐటియు జిల్లా కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం నుంచి నేటి వరకూ అవిశ్రాంత పోరాటాలు చేస్తూ, కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటూ పదుల సంఖ్యలో కార్మిక చట్టాలు సాధించామని గుర్తు చేశారు.

చుకుని కార్మికులకు రక్షణ కవచంగా సిఐటియు నిలిచిందని అన్నారు, భారతదేశ పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికుల కనీస వేతనం కోసం, కార్మిక హక్కుల కోసం, వారి రక్షణ కోసం, నిత్యం కార్మికులతో మమేకమవుతూ, ఐక్యం చేస్తూ, పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు, మే నెల అంటేనే కార్మికుల నెలగా కార్మికులంతా గుర్తుపెట్టుకోవాలని మే మొదటి తారీకు ఎర్రజెండా పుడితే భారతదేశంలో మే 30 తేదీన సిఐటియు ఆవిర్భవించింది అన్నారు, కార్మికులలో కుల, మత ప్రాంత భేదాలు లేకుండా దేశ సమైక్యతను నింపుతూ, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా, కార్మిక వర్గ కష్టాల విముక్తి ధ్యేయంగా సిఐటియు పోరాటాలు చేస్తుందని ఆయన కొనియాడారు, బ్రిటీష్ హయాం నుండి 44 రకాల కార్మిక చట్టాలు పోరాడే సాధించుకుందన్నారు నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసి , నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు ఉరితాడుగా మారినాయని వాపోయారు, దేశ భవిష్యత్తు కోసం నాలుగు కార్మిక కోడ్స్ రద్దు, 29 కార్మిక చట్టాల అమలుకై జులై 9వ తేదీ దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి నాయుడు జిల్లా కార్యదర్శి రమాదేవి,నగర కార్యదర్శులు వెంకట్ నారాయణ ముత్తుజ,మునిసిపల్,సివిల్ సప్లై, జనరల్ హమాలీలు, అంగన్వాడి, భగత్ సింగ్ ఆటో వర్కర్స్ యూనియన్, మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, ఆజాం భాష, ఆదినారాయణ ,సురేంద్ర, శ్రీనివాసరావు కార్మికులు పాల్గొన్నారులి

గుత్తి : సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం గుత్తిలో శుక్రవారం ఘనంగా జరిగింది. స్థానిక పట్టణంలోని గాంధీ కూడలిలో భవనం నిర్మాణ కార్మికుడు వెంకటేష్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.మల్లేష్, వి.నిర్మల, నాయకుడు మురళి, ఐద్వా మండల కార్యదర్శి ఎన్. రేణుక, డివైఎఫ్ఐ నాయకులు అశోక్, ప్రశాంత్, వెంకటేష్, మోహన్, శీను, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మున్సిపల్, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎస్‌కెఎం బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం నుంచి నేటి వరకూ కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికుల సంఘం కార్యదర్శి తేజ్, నాయకులు సూరి, హుసేన్‌పీరా, లావణ్య, పీరా, ఆటో యూనియన్ నాయకులు మోహన్‌కుమార్, వనూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

యువరైతు కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-పుట్లూరు

నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యుదాఘాతంతో మృతిచెందిన యువరైతు సాలివేముల రాజకుళ్లాయప్ప కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు శుక్రవారం సాలివేముల గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ బేల్దారి పని చేసుకుంటూ రాజకుళ్లాయప్ప మృతిచెందడంతో కుటుంబ అనాథలా మారిందన్నారు. రెండేళ్ల క్రితమే తండ్రి మృతిచెందాడన్నారు. ఈనేపథ్యంలో రాజకుళ్లాయప్పను నమ్ముకుని తల్లి, చెల్లెలు పోషణ భారమైందన్నారు. కావున ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ కార్యదర్శి జి వెంకట చౌదరి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి పెద్దయ్య కెవిపిఎస్ నాగభూషణ్ బి భాస్కర్ రెడ్డి జె పెద్దయ్య తదితరులు పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది

అలాగే యువరైతు రాజకుళ్లాయప్ప మృతదేహాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ రాజకుళ్లాయప్ప కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల గౌరవాధ్యక్షులు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతులు శ్రీనివాసులు, సూర్యనారాయణరెడ్డి, ఆంజనేయులు, కుళ్లాయిరెడ్డి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనకాయలు అందించాలి

వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ

బెలుగుప్ప : రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనకాయలనే అందించాలని వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం మండలంలోని వినాయక సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను జెడి తనిఖీ చేశారు. ఇందులోఉ భాగంగా ఇప్పటి వరకూ రైతుల నుంచి సేకరించిన విత్తనాలు, ప్రాసెసింగ్ చేసిన వివరాలు, వివిధ రైతు సేవాకేంద్రాలకు పంపిణీ చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు వేరుశనగ 50,592 (క్వింటాళ్లలో), కందులు 2,380, కొర్రలు 45, వరి 800, పెసలు 60, అలసందలు 60, పచ్చరెటివిత్తనాలు 207 క్వింటాళ్లు మంజూరైనట్లు తెలిపారు. శుక్రవారం నుంచి జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైందన్నారు. ఈ సందర్భంగా వేరుశనగ విత్తనం 148 రైతుసేవా కేంద్రాల్లో 18 వేల క్వింటాళ్ల పొజిషన్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్, టెక్నికల్ ఎఒ రాకేష్‌నాయక్, వినాయక సీడ్స్ ప్రొప్రైటర్ వెంకట్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాలపై అవగాహన

బొమ్మనహాల్ : మండల పరిధిలోని గోవిందవాడ దళితవాడలో ఉన్న ఆర్డీటీ పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతమ్మ, తహశీల్దార్ మునివేలు, ఎస్ఐ నబి రసూల్ మాట్లాడుతూ బాల్యవాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు.

ఇన్ఫోటెక్ కార్యాలయం ప్రారంభం

అనంతపురం కార్పొరేషన్ : జిల్లాకేంద్రంలోని డీమార్ట్ సమీపంలో ఏర్పాటు చేసిన యాక్టరో ఫైట్ ఇన్ఫోటెక్ కార్యాలయాన్ని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఇన్ఫోటెక్ కార్యాలయాలను అనంతపురంలో స్థాపించడం హర్షణీయమన్నారు. జిల్లా యువత ఎంతో సమర్థవంతమైందని, అలాంటి వారికి సాఫ్ట్‌స్కిల్స్‌లో మరిన్ని మెళకువలు నేర్పిస్తే అత్యద్భుతమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటారన్నారు. ఇందుకు ఇన్ఫోటెక్ సంస్థ నిర్వాహకులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య, సాకే పవన్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, కుమ్మర నాగేంద్ర, కిరణ్‌కుమార్, చైతన్య కృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

గుత్తి : మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన నవ అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువజాము నుంచే స్వామికి అభిషేకాలు, అర్చనలు, హారతి, మహా మంగళ హారతి, మండల పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామికి అర్చకులు, వేదపండితులు కళ్యాణం జరిపించగా భక్తులు అక్షింతలు అందజేశారు.

విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం

పామిడి : మండలంలోని 13 రైతు సేవాకేంద్రాల్లో విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర తెలిపారు. ఖరీఫ్-2025వ సంవత్సరం వేరుశెనగ పంట సాగు చేసే రైతులు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో అందించే విత్తనకాయల కోసం రైతు సేవాకేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

పలువురికి ఉద్యోగోన్నతులు

అనంతపురం : జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పని చేస్తున్న ఐదుగురు ల్యాబ్ అసిస్టెంట్లు, ఒక రికార్డ్ అసిస్టెంట్‌కు జూనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఛైర్‌పర్సన్ ఛాంబర్‌లో వారికి ఉద్యోగోన్నతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇన్‌ఛార్జి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

బొమ్మనహాల్ : మండలంలోని దర్గావన్నూరు గ్రామంలో ఉన్న రెండు రేషన్ దుకాణాలను తహశీల్దార్ మునివేలు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వినియోగదారులకు కచ్చితమైన తూకాలతో నిత్యావసర సరుకులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కేశప్ప, వీఆర్వో రామన్న, తదితరలు పాల్గొన్నారు.

విత్తనకాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా విత్తన వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు మీ పరిధిలోని రైతుసేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన కాయల కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం తీసుకెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంపులు

రాయదుర్గం : పట్టణంలోని ఏడు మసీదుల్లో గతనెలలో రాయదుర్గ్ ఉల్మ వారి ఆధ్వర్యంలో మస్జిద్ కమిటీ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన వేసవి శిబిరం శుక్రవారం ముగిసింది. ఇందులో భాగంగా పిల్లలకు నేర్చుకున్న దీనివిద్య, సూరాలు, హదీసులు, దువాలు తమ కాలనీల్లోని మసీదుల్లో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, న్యాయవాది అబ్దుల్‌వహాబ్, ఆడిటర్ అబుబక్కర్, చమ్మ అస్లాం, బ్రెడ్ శర్మాస్, రేషం అమాన్, మహమ్మద్ రఫీక్, మహమ్మద్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన

పుట్లూరు : మండల పరిధిలోని శనగలగూడూరు, పుట్లూరు గ్రామాల్లో చీనీ, నిమ్మ, దానిమ్మ, అరటి పంటల సాగు, యాజమాన్య పద్ధతులు, చీడపీడలు, వాటి సస్యరక్షణ చర్యలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానవన ప్రధాన శాస్త్రవేత్త సుబ్రమణ్యం మాట్లాడుతూ వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రెడ్డిపల్లి ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రేకులకుంట సీనియర్ శాస్త్రవేత్త రాజన్న, మండల వ్యవసాయ అధికారిణి కాత్యాయిని, ఎస్ఎంఎస్ చందన, ఆత్మ ఎటిఎం హిమబిందు, ఎఇఒ హరి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లోనే రేషన్ పంపిణీ

యల్లనూరు : మండలంలోని దుకాణాల్లోనే జూన్ 1వతేదీ నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు సిఎస్‌డిటి రాజా తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారని, అయితే ఎండియు ఆపరేటర్లను తొలగించిన కారణంగా దుకాణాల్లోనే రేషన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ముని, ఆర్ఐ నారాయణమ్మ, విఆర్ఒలు, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

3న గూగూడులో తలనీలాల సేకరణకు వేలం

నార్పల : వచ్చేనెల 3వతేదీన మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి ఆలయంలో భక్తులు సమర్పించే తలనీలాలను పోగు చేసుకునేందుకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకేతపురం శోభ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండుసార్లు వేలంపాట నిర్వహించినా పాటదారులు ఎవరూ రాకపోవడంతో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో తిరిగి ఈనెల 3న వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు.

డ్రైడే పాటించాలి

రాయదుర్గం : వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందకుండా ఫ్రైడే డ్రైడే పాటించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. శుక్రవారం రాయదుర్గంలోని 6వ సచివాలయం, గుమ్మఘట్ట మండలంలోని బేలోడు గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఎఎన్ఎంలు శోభారాణి, మంజుల, ఎంఎల్‌హెచ్‌పి సరస్వతి, ఆశా కార్యకర్తలు యశోద, రుద్రమ్మ, రోజా, పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

గుత్తి : స్థానిక కోట ప్రాంతంలో వెలసిన రేణుకా యల్లమ్మ ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాన్ని ఇచ్చారు. ఆలయం పక్కన గదుల నిర్మాణం కోసం అనంతపురంలోని లక్ష్మీ నగర్ కు చెందిన బి.వెంకటస్వామి, బి.గిరమ్మ జ్ఞాపకార్థం కుమారులు, మనవళ్లు రూ.1,00,116 విరాళాన్ని అందజేశారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : తాడిపత్రి జీఆర్పీ రైల్వేస్టేషన్ పరిధిలోని జూటూరు–కోమలి రైల్వేస్టేషన్ మధ్య రైల్వే ట్రాక్‌పై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రికి చెందిన రంగా (45) రోజూ కూలి పనులకు వెళ్లి జీవనం సాగించేవాడు. ఈనేపథ్యంలో మద్యానికి బానిసైన రంగా ఎక్కువగా అప్పులు చేశాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

చదువుతోపాటు సంస్కారం అవసరం

సిబిఐ రిటైర్డ్ జెడి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం కూడా ముఖ్యమే అని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్, ఇన్‌స్పైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షల్లో 550పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సంస్కారం, వినయం చాలా అవసరమన్నారు. విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. అనంతరం దాదాపు 390 మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులతోపాటు శాలువాతో సత్కరించి మెమొంటో, సర్టిఫికెట్లు అందజేశారు. ఇందులో భాగంగా సంధ్యామూర్తి శిష్య బృందం చేసిన కూచిపూడి, భరతనాట్యం, కళాకారుడు తరిమెల రాజు బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఎఎస్పీ మల్లికార్జునవర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, సుంకు వేణుగోపాల్, శరత్‌చంద్ర ఐఎఎస్ అకాడమీ తోట శరత్‌చంద్ర, తేజశ్వర్‌రెడ్డి, భవాని రవికుమార్, గిరిధర్ ప్రసాద్‌రాయ్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో సులువుగా వ్యవసాయం

ప్రజాశక్తి-గుత్తి

నూతన సాంకేతికతతో రైతులు సులువుగా వ్యవసాయం చేసుకోవచ్చని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కె.సుధారాణి, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కె.లక్ష్మన్న, డాక్టర్ వై.రమణ సూచించారు. శుక్రవారం మండలంలోని తొండపాడు, వన్నెదొడ్డి గ్రామాల్లో ఎడిఎ ఎం.వెంకటరాముడు, ఎఒ ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఏకపంట విధానానికి స్వస్తి చెప్పి పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలన్నారు. ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట వేయడం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. అనంతరం భూసార పరీక్ష పత్రాలు పంపిణీ చేశారు. అలాగే డ్రోన్ ద్వారా పిచికారి చేయడాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారిణి మిత్రవింద మాధవి, పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్, ఆత్మ బిటిఎం ఎం.లావణ్య, వీఆర్వో శ్రీనివాసులు, నాయకులు కొత్తపల్లి రంగయ్య, పురుషోత్తం, శ్రీనివాస్‌యాదవ్, గౌతమపురి ఎఫ్‌బిఒ సతీష్, ఆర్ఎస్‌కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర రిజిస్ట్రేషన్ వివరాలను అప్‌డేట్ చేయాలి

అనంతపురం కలెక్టరేట్ : యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసి యోగాంధ్ర కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు సంబంధించిన యాప్‌లో త్వరితగతిన అప్డేట్ చేయాలని, రిజిస్ట్రేషన్స్ పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకష్ణారెడ్డి, జడ్పి సిఈఓ రామసుబ్బయ్య, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఆయుష్ అధికారులు డా.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ఉరవకొండ : మండల పరిధిలోని మోపిడి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ రవిప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు కనీసం రూ.306 వేతనం అందేలాగా పనులు చేయాలన్నారు. పనులు చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రమాద బీమాను కచ్చితంగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ విమల, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హుల జాబితా విడుదల

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థుల జాబితా విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE GOOTY
O.S. No: 3/2025

Between:
1. Erambula Suresh Naidu
2. Maddela Sridevi
3. Erambula Sumalatha
4. Erambula Mounika ...Petitioners

And

NIL ...Objectors

NOTICE

పై తెలిపిన వాదులు ఎరాంబుల మీనా కుమారికి చెందిన మెయినాబాదు పోస్టాఫీసు, గుంతకల్లు వారి వద్ద వున్న డిపాజిట్టుపై Succession Certificate కొరకు అర్జీ దాఖలు చేసి యున్నారు. ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు గాని, ఆరోపణలు గాని వున్న యెడల వారు పై తెల్పిన కోర్టు నందు 11-07-2025వ తేదిన ఉదయం 10:30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకోవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.B.SUBBAIAH,
Advocate, Ananthapuram.
Cell No:9393725919.

హామీలు అమలు చేయలేకే వైకుంఠపాళి కథలు

ప్రజాశక్తి -అనంతపురం

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చెయలేకే సిఎం చంద్రబాబు వైకుంఠపాళి కథలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు ఇటీవల కడపలో నిర్వహించిన మహానాడులో మళ్లీ మమ్మల్నే గెలిపించండని ప్రజలను వేడుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం తగ్గించారని, గాలేరు, నగరికి జగన్ రెండువేల కోట్లు కేటాయిస్తే దాన్ని చంద్రబాబు రద్దు చేశారని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అమల ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు రామాంజనేయులు, సుధీర్‌రెడ్డి, హరినాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సేవ చేయడంలో సంతృప్తి

వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ చిట్టెంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు

31 ఏళ్లుగా రైతులకు అందిస్తున్న సేవలో సంతృప్తి ఉందని వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ చిట్టెంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం పదవీ విరమణ చేయు సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ పెద్దవడుగూరు మండలం రావులుడికి గ్రామంలోని ఓ చిన్న రైతు కుటుంబంలో జన్మించిన తాను వ్యవసాయ శాఖలో ఉద్యోగం పొంది రైతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్య పెద్దవడుగూరు మండలం రావులుడికిలో, పదో తరగతి గుత్తిలో, ఇంటర్ అనంతపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో పూర్తి అయ్యి డిగ్రీ విద్యకు చేరానన్నారు. అప్పుడు తమ తండ్రి సి.రంగారెడ్డి వ్యవసాయ శాఖలో డిపో క్లర్క్ ఉంటూ 1985లో చనిపోయారన్నారు. దీంతో కుటుంబ బాధ్యతల్లో ఉన్న తనకి కారుణ్య నియామకం కింద వ్యవసాయ శాఖలో ఉద్యోగం ఇచ్చారన్నారు. ఉద్యోగంలో చేరే సమయంలో సెక్యూరిటీ బాండు రూ.970 చెల్లించి చేరాలని నిబంధన ఉండేదన్నారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా రూ.970 సమకూర్చుకునేందుకు తొమ్మిది రోజులు పట్టిందన్నారు. అక్కడి నుంచి వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్‌గా ఎదిగానన్నారు. నాటి నుంచి వరకూ జిల్లా వ్యవసాయ అధికారి సూచనలకు అనుగుణంగా పని చేసి అందరి మన్ననలు పొందానన్నారు. సుమారు 39 ఏళ్లపాటు తన వంతు బాధ్యతగా.. ఓ రైతుబిడ్డగా.. రైతు సేవ చేసే అవకాశం రావడం మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తన కుమారుడు సి.రవికిశోర్‌రెడ్డి ఎంఎస్‌సి అగ్రికల్చర్ విద్యను అభ్యశించి కెనడాలో ఉద్యోగం చేస్తూ స్థిర పడినట్లు తెలిపారు.

సమాజానికి అవసరమైన పరిశోధనలు చేయాలి

జెఎన్‌టియు విసి సుదర్శనరావు

ప్రజాశక్తి-గుత్తి

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

విద్యార్థులు సమాజాభివృద్ధికి అవసరమయ్యే పరిశోధనలు చేయాలని జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు అన్నారు. శుక్రవారం స్థానిక గేట్స్ కళాశాల ఆవరణలో ఎంబిఎ, ఎంసిఎ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శనరావు మాట్లాడుతూ పట్టభద్రులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఆర్అండ్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ వైశాలి గోర్పడే మాట్లాడుతూ పట్టభద్రులు అంకితభావంతో పనిచేసే ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సమాజాభివద్ధికి సమయాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం ఎంబిఎ, ఎంసిఎ కోర్సు పూర్తిచేసిన తొలి బ్యాచ్ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల టాపర్లుగా నిలిచిన షేక్ అరిఫాబేగం, షేక్ రేష్మాకు గోల్డ్‌మెడల్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్‌బాషా, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాల రద్దు నోటిఫికేషన్ బాధాకరం

కౌన్సిల్ మీట్‌లో సభ్యులు

ప్రజాశక్తి-రాయదుర్గం

గతంలో ఇందిరమ్మ ఇల్లు, జగనన్న కాలనీల్లో ఇళ్లస్థలాలు పొందిన లబ్ధిదారులకు 'మీ ఇళ్ల పట్టా ఎందుకు రద్దు చేయకూడదు' అని రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడం తగదని పలువురు మున్సిపల్ వార్డు సభ్యులు అన్నారు. పురపాలక సంఘం అధ్యక్షులు పొరాలు శిల్ప అధ్యక్షతన శుక్రవారం పురపాలక సంఘం సాధారణ, అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు గోవిందరాజులు, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పేరిట అనేక మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ పట్టా పత్రాలను లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. గృహ నిర్మాణ సంస్థ అధికారులు వాటిని తమ వద్ద ఉంచుకోగా కొందరు మాత్రం పక్కా ఇల్లు నిర్మించుకున్నారని, మరికొందరు సమైక్యాంధ్ర ఉద్యమం, మరో కారణాలవల్ల ఇల్లు నిర్మించకపోగా అనంతరం వాటిలో కొన్ని స్థలాలలో ఇతరులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్నారు. జగన్ పాలనలో జగనన్న కాలనీల్లో కూడా ఇలాంటి పరిస్థితిలే నెలకొన్నాయన్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు కాలనీలను సందర్శించి పలువురు లబ్ధిదారులకు నోటీసులు అందజేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు సిద్ధంగా ఉన్నప్పటికీ వారికి నిర్మించుకునేందుకు అవకాశం ఇవ్వక, ఎందుకు రద్దు చేయకూడదు అని నోటీసులు జారీ చేయడం తగదన్నారు. అర్హులైన నిరుపేదలకు లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలన్నారు. ఈ విషయమై తాము రెవెన్యూ అధికారులతో చర్చిస్తామని కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. పురపాలక సంఘానికి చెందిన నాలుగు ట్రాక్టర్లు, ట్రాలీలు పూర్తిగా శిథిలావస్థలో వచ్చేవరకు ఎందుకు మరమ్మత్తు చేయించలేదని సభ్యులు ప్రశ్నించారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, మున్సిపల్ ఇంజినీర్ రవిప్రకాష్‌నాయుడు, ప్రతాప్, టిపిఎస్ మురళీమోహన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్రయాదవ్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-ఉరవకొండ :

విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామ శివారులో ఉన్న ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ.12,63,028 వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 10నెలల కాలంలో భక్తులు సమర్పించిన కానుకలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎం.వన్నూరుస్వామి పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.విజయ్‌కుమార్, పాల్తూరు ఎపిజిబి సిబ్బంది, పాల్తూరు ఎస్ఐ మురహరి, టిడిపి నాయకులు వన్నూరుస్వామి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-యాడికి

మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్‌లో ఏషియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఇ క్లస్టర్ స్టేట్ కోఆర్డినేటర్ పి.శ్రీనుబాబు, జిల్లా ట్రైనర్ కె.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రతిఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్‌లో ఎవరైనా బ్యాంకు ఖాతా వివరాలు.. ఒటిపిలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. అదేవిధంగా ఫోన్, మెయిల్స్ ద్వారా వచ్చే వెబ్‌సైట్లను ఓపెన్ చేయవద్దన్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు మన ఫోన్లు, కంప్యూటర్లు హ్యాక్ చేసి డాటా మొత్తం సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ గుండా నారాయణస్వామి, విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్, కుండా లక్ష్మీనారాయణ, సుధాకర్, లింగం చంద్రశేఖర్, శివకోటి మురళి, తిరుమలేష్, కాకతీయ శివప్రసాద్, రవి, చలమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.